స్థానికులకు ఉపాధి కల్పించకుంటే

దశలవారీ ఆందోళన: మధు



విశాలాంధ్ర - కాకినాడ : పరిశ్రమలు, భవన నిర్మాణం, వ్యవసాయ తదితర రంగాల్లో కారు చౌకగా దొరుకుతున్న ఇతర రాష్ట్రాలవారిని పనుల్లో నియమించుకుంటున్నారనీ, దీంతో స్థానికులకు అవకాశం కల్పించడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. స్థానిక పిఆర్ భవన్లో ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ, ఈ జిల్లాలో ఏ పనుల్లో చూసిన ఇతర రాష్ట్రాల వారే కనబడుతున్నారని, కారణం వారితో రాత్రి పగలు శ్రమదోపిడి చేయించుకుంటూ తక్కువ వేతనంతో పని చేయిస్తున్నారని ఆరోపించారు. స్థానికులైతే ఎక్కువ వేతనం ఇవ్వాలన్న కారణంతో వారికి పనులు కల్పించడం లేదని మధు ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీ నిర్మాణంలో 90 శాతం మంది ఇతర రాష్ట్రాల వారే పనిచేస్తున్నారని అన్నారు. స్థానిక పరిశ్రమల్లో మహిళలను కూడా ఒరిస్సా, బీహార్, గుజరాత్ రాష్ట్రాల నుండి తీసుకొచ్చి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని మధు విమర్శించారు. దీనివల్ల స్థానికులకు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రంగంలో అధిక శాతం స్థానికులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై దశల వారి ఆందోళన చేస్తామని మధు హెచ్చరించారు.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 23, 24, 25 తేదీలలో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని, దీనికి అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు. ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగుల సంఘం రీజనల్ కార్యదర్శి కె ఆదినారాయణమూర్తి, ఉద్యోగ సంఘాల నాయకులు చింతపల్లి సుబ్బారావు, ఏఐటీయూసీ నాయకులు పిఎస్ నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, జార్జి బాబు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి టి అన్నవరం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ యూనియన్ నాయకులు ఎంఎస్ నారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు రామయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, రామకృష్ణ, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు' పరిరక్షణ దీక్షలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దీక్షల్లో భాగంగా ఈ నెల 23న కోనసీమ జిల్లా రామచంద్రపురం డివిజనల్ కార్యాలయం వద్ద, 24న కొత్తపేట డివిజనల్ అధికారి కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సీపీఐ నేతృత్వంలో తలపెట్టిన నిరాహారదీక్ష జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ కె సత్తిబాబు పిలుపు నిచ్చారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నేడు, రేపు ప్రత్యేక ఆధార్ నవీకరణ కేంద్రం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం: జిల్లా, డివిజన్, క్షేత్ర స్థాయి స్పందన కార్యక్రమం సోమవారం నుంచి యథాతథంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల స్థాయి లో జరిగే స్పందన లో అర్జీలు అందించ వొచ్చు అని తెలిపారు. ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి కాకుండా, వారి పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో , మండల పరిధిలో అర్జీలు అందచేయాలని తెలిపారు. ఆధార్ కార్డు ను నవీకరణ చేసే ప్రక్రియలో భాగంగా సోమ, మంగళవారం రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. బయోమెట్రిక్, ఐరిష్, ఫోన్ నంబర్, చిరునామా తదితర నవీకరణ చేసుకోవడానికి ఇక్కడ అవకాశం ఉందన్నారు. చిరునామా మార్పు కోసంనిర్ధారిత ధ్రువపత్రాలను (జెరాక్స్) తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు.

తలస్సేమియా వైద్య సహాయానికి కృషి: ఎంపీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : తలస్సేమియా చిన్నారులకు 'బోన్ మేరో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్' కు కావలసిన ఆర్థిక, వైద్య సహాయం విషయంలో తన చేతనైన కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ భరోసా ఇచ్చారు. ఆదివారం రాజమండ్రి గోదావరి ఘాట్ త్యాగరాజ్ కళాక్షేత్రంలో జైన్ సేవా సమితి ఆధ్వర్యంలో సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ (బెంగుళూరు) నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తలస్సేమియా చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. తలస్సేమియా బాధితుల ఆరోగ్యం, వారి జీవితంలో వెలుగులు నింపేందుకు నిర్వాహకులు విక్రమ్ జైన్, బెరూలాల్ బృందం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఎంపీ భరత్ అభినందించారు.

లోకేశ్ పాదయాత్ర విజయవంతం కావాలి

విశాలాంధ్ర - అనపర్తి : ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజల సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితుల్లో వున్నారని ముఖ్యంగా యువత దిక్కుతోచని స్థితిలో వుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం,సిబియం లోబేతేల్ బాప్టిస్ట్ సంఘం వారి చర్చ్ లో ఈ నెల 27 నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో నిర్వహించే పాదయాత్ర విజయవంతం కావాలని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకర్ రెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,మల్లిడి శ్రీనివాసరెడ్డి, మామిడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక జ్ఞానం సర్వ మానవాళికి ఆదర్శం

విశాలాంధ్ర - సీతానగరం/ కోరుకొండ: ఖురాన్ లోని ధార్మిక జ్ఞానం సర్వ మానవాళికి ఆదర్శం అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. స్థానిక కొంతమూరు గ్రామంలోని జామియా సిద్దిఖియా ఉలుమ్ మదర్సా ప్రాంగణంలో జరిగిన దస్తార్ బంది కార్యక్రమంలో రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తో కలిసి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిలుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదర్సా లో ధార్మిక విద్యను అభ్యసిస్తున్న వందలాదిమంది విద్యార్థులలో 24 మంది విద్యార్థులు ఈ రోజు హాఫీజ్ ఏ ఖురాన్ పూర్తిచేయడం చాలా సంతోషకరమని అన్నారు. చందన నాగేశ్వర్, తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మొహమ్మద్ ఆరిఫ్, కార్మిక నాయకులు షేక్ చానా,సయ్యద్ ముజ్జు,షేక్ అస్లం,డాక్టర్ అలీ,మదర్సా నిర్వాహకులు షేక్ సాజిద్, కొంతమూరు గ్రామా ప్రెసిడెంట్ షేక్ మౌలా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆలమూరు : అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం జొన్నాడ గౌతమి కొత్త బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలుగా వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జొన్నాడ వైపు నుండి రావులపాలెం వైపు వెళుతున్న లారీని ఏపీ39 ఎంబి 9983 నెంబరు గల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు వెనక నుండి ఢీకొట్టడంతో ఇద్దరు యువకులకు తలకు బలమైన గాయాలైనట్లు తెలిపారు. హైవే పోలీస్ పెట్రోలింగ్, హైవే పెట్రోలింగ్, హైవే అంబులెన్స్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఇద్దరు యువకులను స్థానికులు వేరే వాహనంపై ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రజక వర్తక సంఘం బల్లల పండుగ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : టౌన్ రజక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శేషయ్య మెట్ట నందు ఉన్న రజక కమ్యూనిటీ హాల్ నందు రజకుల బల్లలు పండగకు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం టౌన్ రజక సంఘం ప్రెసిడెంట్ శీలం శ్రీనివాసరావు,గౌరవ అధ్యక్షులు పాలమూరి వెంకటరావు,వైస్ ప్రెసిడెంట్ దేవర శ్రీనివాసరావు,తూరంగి వెంకటరమణ,కడిమి అప్పారావు,పచ్చిపాల సూర్య నారాయణ,బోడకుర్తి గోపి,ఉల్లూరి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'హాత్ సే హాథ్ జోడో అభియాన్' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కొవ్వూరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి కుమారి పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో కొవ్వూరు మండల అధ్యక్ష కార్యదర్శులతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం వెల్లి విరిసిందని అరుణ్ కుమారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేష్ట సతీష్ బాబు, మార్టిన్ లూథర్, డిసిసి మాజీ అధ్యక్షులు రఫీ యుల్లాబెగ్, తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా కానిస్టేబుల్ పరీక్షలు

విశాలాంధ్ర - రాజానగరం : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కానిస్టేబుళ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.టేకి అన్నారు. మండలంలో పరీక్ష కేంద్రాలను రీజినల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్ టేకి పరిశీలించారు. 91శాతం మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. 29 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగినట్లు చెప్పారు.పరీక్షలకు మొత్తం 12,424 మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో 11,340 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా మిగితా 1084 మంది వివిధ కారణాలతో గైహాజరైనట్లు చెప్పారు.కాగా, పరీక్ష కేంద్రాల వద్దకు పది గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించక పోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

ఆటో డ్రైవర్ల ఔదార్యం

మండలంలోని దివాన్ చెరువు సమీపంలోని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు ఆదివారం పరీక్షలు నిర్వహించారు.పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు జాతీయ రహదారి కి సుమారు 2 కిలోమీటర్లు దూరం లోపలికి వాహన సదుపాయం లేకపోవడంతో దివాన్ చెరువు గ్రామంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆటో సర్వీస్ నిర్వహించి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలు వద్దకు చేర్చారు.

9006 మంది హాజరు

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాంపస్ లో నిర్వహించిన కానిస్టేబుల్ రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్. ప్రొఫెసర్ ఎం శ్రీనివాసరెడ్డి తెలియజేసారు.

12 పరీక్షా కేంద్రాలలో మొత్తం 10000 మంది అభ్యర్థులుగాను 9006 మంది హాజరయ్యారు. 994 మంది పరీక్షలకు హాజరు కాలేదని ఆయన తెలియజేశారు. పెద్దాపురం ఇంచార్జ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం వెంకటేశ్వరావు మరియు ఎఆర్ అడిషనల్ ఎస్పి సత్యనారాయణ పర్యవేక్షణలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పారావు, గండేపల్లి ,జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్లు తదితర పోలీస్ సిబ్బంది సహకారంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కాకినాడ జిల్లా ఎస్పిఎం రవీంద్రనాథ్ బాబు పరీక్షా కేంద్రాలు పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

103 మంది గైర్హాజర్

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా ఎస్పి రవీంద్రబాబు పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే ఈ పరీక్ష కేంద్రానికి 1000 మంది అభ్యర్థులను కేటాయించగా 897 మంది(పురుషులు 731, స్త్రీలు 166)హాజరు అయ్యారని, 103 మంది హాజరు కాలేదని తెలియజేయసారు. పెద్దపురం ఇంచార్జి డిఎస్పీ వెంకటేశ్వరరావు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్కె శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ వినయ్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

దీప్తి కళాశాలలో....

విశాలాంధ్ర - మామిడికుదురు : స్థానిక దీప్తి కళాశాలలో ఏర్పాటు చేసిన ఏపీఎస్ఎల్పీఆర్బీ పోలీసు కానిస్టేబుల్ రాత పరీక్షకు 269 మంది హాజరయ్యారని పరీక్ష కేంద్రం ముఖ్య నిర్వాహకుడు మోకా రంగారావు, పర్యవేక్షణ అధికారి అనురాగ్ తెలియజేశారు. నగరం ఎస్సై జానీభాష ఆధ్వర్యంలో పోలీసులు పూర్తి బందో బస్తు నిర్వహించారు. అలాగే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా దీప్తి డివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

జగన్ బాదుడికి బ్రేకుల్లేవ్!

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మాయ మాటలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను మూడేళ్లుగా మోసం చేస్తూ ధరల భారాలు మోపుతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నగరంలోని 22వ డివిజన్లో నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం అరాచక పాలన వల్ల పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న కష్టాల నుంచి బయటపడాలంటే జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడటమే లక్ష్యమని, 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి నారా చంద్రబాబు నాయుడును తెచ్చుకోవాలని, అందుకు ఇప్పటి నుంచే ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జగన్ బాదుడికి బ్రేకుల్లేకుండా పోయాయన్నారు. రెడ్డి మణేశ్వరరావు, సప్పా వెంకట రమణ, కదలి రామకృష్ణ, కురుమిల్లి విజయ శేఖర్, యిన్నమూరి రాంబాబు, బత్తుల శ్యామల రావు, నల్లం శ్రీను, మాటూరి సిద్ధు, శెట్టి జగదీష్, ఎంఎన్ రావు, నిమ్మలపూడి గోవింద్, కొత్త రాజేష్, గ్రంధి రాజా, పప్పు మురళి, బి నారాయణ, కోరుకొండ రామ్ ప్రసాద్, బోడా గుప్త, సిహెచ్ శివ, కిరీటి, మరుకుర్తి రవి యాదవ్, నల్లం ఆనంద్, కర్రి కాశి, రమణ కుమారి, కొమ్మ రమేష్, గోవిందవర్జుల శ్రీనివాస్, కురగంటి త్రినాధ్, సలాది ఆనంద్, కానేటి ప్రభు, కానేటి కృపామణి, పుల్లూరి శ్రీను, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : కస్టమ్స్ యాక్ట్ 60వ సంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వచ్ఛ పక్వాడలో బాగంగా కాకినాడ కస్టమ్స్ హౌస్ ఆధ్వర్యంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ (కేఎస్ పిఎల్), పోర్ట్ డిపార్ట్మెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పీఎఫ్), ఫారెస్ట్ అధికారులు, ఆల్ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల మరియు షిప్పింగ్ ఏజెన్సీ ఏజెంట్లు సహకారంతో హోప్ ఐలాండ్లో గల పరిసర ప్రాంతాలలో ఆదివారం క్లీనింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్ మరియు గాజు సీసాలను సేకరించి వ్యర్థాలను కాకినాడ నగరపాలక సంస్థ డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా కస్టమ్స్ అడిషనల్ కమీషనర్ సాధు నరసింహ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ పక్వాడలో బాగంగా కాకినాడ హోప్ ఐలాండ్ ను పర్యాటకుల సౌకర్యార్థం క్లీన్ చేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ కే.విజయ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వి వెంకటరెడ్డి లు సూచించారు. కాకినాడ సిపోర్ట్ లిమిటెడ్ సీఈవో మురళీధర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బీచ్‌ను రెండు సంవత్సరాలకు దత్తతు తీసుకుని 6 మంది సిబ్బందితో రోజు క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ట్రస్ట్ హాస్పటల్ ఎండీ డాక్టర్ రామకృష్ణ, బెల్ రైస్ అధినేత రాఘవ రెడ్డి, కేఎస్ పీఎల్ కెప్టెన్ జాకబ్, జీఎం మురళీ కృష్ణ, కేఎస్ పీఎల్ సిబ్బంది, ఎస్ పీఎఫ్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, కస్టమ్స్ సూపరిండెండెంట్లు సీహెచ్ సతీష్ సింగ్, ఈ శ్రీనివాస్ చౌదరి, కే శివ కుమార్, సీహెచ్ ఈశ్వర్ రావు, కే వెంకటేష్, పీ ఆనంద రావు, సుధాకర్, హేమంత్ మీనా, పూర్ణ చందర్ రావు, కే కన్నారావు, ఎస్ సత్యనారాయణ, మనోజ్ సింగ్, విడి విజయ్ కుమార్, సుధీర్ కుమార్, ఎస్ నరసింహారావు, మహంతి ప్రసాద్ ఇన్ స్పెక్టర్లు రామరాజు, రామకృష్ణ, బి కృష్ణ, జితేందర్, అవినాష్, ప్రదీప్ కుమార్ మినిస్టీరియల్ సిబ్బంది కె విజయకుమార్, హవాల్దర్లు జి సెల్వరాజు, బి శివ శంకర్, కాకినాడ వెటర్నరీ పాలి క్లినిక్ డాక్టర్ జి రవి బాబు, ఆల్ ఇస్ వెల్ సంస్థ ప్రతినిధి కిషోర్ కుమార్, సిహెచ్ కమలాకర్ రావు, టీవీ ఎస్ఎన్ రెడ్డి, రాజేంద్ర రెడ్డి మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహునాయకత్వంతో ఎస్సీల్లో అనైక్యత

విశాలాంధ్ర - కరప : స్థానిక చిరంజీవి కళ్యాణ మండపం నందు ఆదివారం ఎస్సీ, ఎస్టీ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుట జరిగిందని సభాధ్యక్షులు దళిత రచయిత సవిలి రాజేష్ పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా భారతదేశ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు పొనుగుబట్ల విష్ణుమూర్తి పాల్గొని ఎస్సీ, ఎస్టీ, జాతులకు జరుగుతున్న అన్యాయాలపై కూలంకుషంగా వివరించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోకా పవన్ కుమార్ పాల్గొని ఎస్సీ, ఎస్టీ జాతుల సంఖ్యాబలాన్ని ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసి వారిని చైతన్య పరచాలని పవన్ కుమార్ తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ, ఎస్టీ సమస్య ఓ కుమ్మడిగా పోరాటాలకి సిద్ధం చేయాలని తీర్మానించారు. సిద్ధం కావాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఏడు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఎమ్మెల్సీ అనంత బాబు పదవి రద్దు చేయాలని, సార్జి సీటు వేయకుండా కాలయాపన చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని, ఉపప్రణాళిక చట్టాన్ని పొడిగించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పునరుద్ధరించాలని, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు తెరిచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, మతోన్మాదులు దాడుల నుంచి రక్షించాలని మతోన్మాదుల దాడుల నుండి రక్షించాలని వివిధ అంశాలపై తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. చిన్నం వెంకటేశ్వరరావు, మాత అప్పారావు, మారేళ్ల వెంకటరమణ, సాదే వీరరాఘవులు, శోభన్ బాబు దాలిపర్తి శ్రీనివాస్, బుద్దాల రాంప్రసాద్, పని ఈశ్వరరావు, బాబ్జి, వీర ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ సాధనకై ప్రజా ఉద్యమం

విశాలాంధ్ర - అమలాపురం : కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ సాధనకై జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు యువకులు, ఉద్యోగులు అన్ని వర్గాల వారితో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ రైల్వే సాధన సమితి హెచ్చరించింది. రైల్వే నిర్మాణ పనులు నిలిపివేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం బట్నవిల్లి గ్రామంలో ఉన్న అప్పటి రైల్వే శాఖ మంత్రి వేలు శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 20 సంవత్సరాలుగా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయకుండా ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే లైన్ నిర్మాణ సాధన కొరకు అతి త్వరలో అన్ని వర్గాల ప్రజలతో ఐక్యంగా కోటిపల్లి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నుండి నరసాపురం వరకు నిరసన ర్యాలీ చేపడతామని ప్రభుత్వాలు స్పందించిన పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అఖిలపక్ష సమావేశంలో బొంతు రమణ రేవు తిరుపతిరావు కారేం వెంకటేశ్వరరావు, గుంగుమళ్ల శ్రీనివాస్, బత్తుల సాయి, బిఎస్ మూర్తి, మహాదశ నాగేశ్వరరావు, డిబి లోక్, బొంతు బాలరాజు, జంగా బాబురావు, పశ్చిమాల వసంత కుమార్, మధుర నరసింహమూర్తి, ఇసుకపట్ల రఘుబాబు, ఎంఏకె భీమారావు, అమల దాసు, బాబురావు, కుంచే బాబులు, పాలమూరు మోహన్ బాబు, ఆకుమర్తి రవి, ఐతాబత్తుల సుభాషిని, దేవరపల్లి శాంతికుమార్, డాక్టర్ కోట హనుమంతరావు, జై భీమ్ చంద్ర, ముత్తా బత్తుల శ్రీనివాస్, పరమట అశోక్, సాపే రమేష్, పాలమూరు వెంకట్ పాల్గొన్నారు.

లేబర్ లైసెన్స్ తప్పనిసరి

కెమిస్ట్ డ్రగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజల్లో వచ్చే చిన్నపాటి రోగుల కోసం, వైద్యులు సిఫార్సు మేరకు ఫార్మసీ(మందుల దుకాణాలు)కి వచ్చే ప్రజల కోసం తమ తమ దుకాణాల్లో తప్పనిసరిగా ప్రభుత్వం ఆదేశించిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని,అలాగే లేబర్ లైసెన్స్ సైతం తమ దుకాణాల్లో ఉండాలని డ్రగ్ ట్రేడ్ రాజమహేంద్రవరం అసోసియేషన్,ఎన్నికల క్షమిటీ కన్వీనర్ బలభద్ర వెంకటరాజు(రాజా),కో-కన్వీనర్ రాయపూడి శ్రీనివాసరావు అన్నారు.రాజానగరం, రంగంపేట డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజానగరం ఆయా మండల నూతన అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. రాజమండ్రి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ సెక్రటరీ టివివిజె.మోహన రావు, రాజమండ్రి జ్ కోశాధికారి ఎం.వి.వై. సంపత్ కుమార్, కెమిస్ట్ డ్రగ్ అసోసియేషన్ రాజానగరం మండల అసోసియేషన్ అధ్యక్షులు లంక దొరబాబు, కార్యదర్శి ఎన్.భానుశంకర్,కోశాధికారి రాంబాబు, రంగంపేట మండల అధ్యక్షులు సి. హెచ్.ప్రభకరం,కార్యదర్శి ఎ. నాగేశ్వరరావు,ఫార్మసీ దుకాణ యజమానులు దిండి సత్యనారాయణ,బొడ్డు కృష్ణారాజు గుప్త, కుసుమంచి రాంబాబు,లంక కాశీ,ప్రగడ నారాయణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై పన్ను... చెత్త పరిపాలనకు నిదర్శనం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రభుత్వాలు అనుసరించే తప్పుడు విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టే జర్నలిస్టులపై కూడా వృత్తి పన్ను విధించడం వైసీపీ చెత్త పరిపాలకు నిదర్శనమని బీజేపీ జిల్లా కోశాధికారి అడబాల గణపతి రావు అన్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర తో ఆదివారం చారవణిలో మాట్లాడారు.దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ చెత్త మీద పన్నులు విధిస్తున్న వైసీపీ ప్రభుత్వం చివరకు మద్యం ఇసుక మట్టి విధానాల ద్వారా దోపిడీ చేస్తున్న వైసిపి ప్రభుత్వం తాజాగా జర్నలిస్టుల మీద పడ్డారని మండిపడ్డారు.ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ వాస్తవాలను ప్రపంచానికి తెలియజేస్తున్న జర్నలిస్టులపై వృత్తి పన్ను విధించిన ఈ ప్రభుత్వాన్ని జర్నలిస్టులు ప్రజలు తొందరలో ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. ఇళ్ల స్థలాలు కానీ మరే ఇతర సౌకర్యాలు కల్పించకపోయిన ప్రజాసేవ పరమావధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానపరచడమే అని దుయ్యబట్టారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కడియం మండలం వేమగిరి తోట రాజీవ్ నగర్ కాలనీలో అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులు కుడుపూడి వెంకన్న మరియు కుడిపూడి మణికంఠల కుటుంబాలను రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరామర్శించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు బాధితులకు వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని వారికి అన్ని వసతులు కల్పిస్తామని, ప్రభుత్వం కూడా బాధితులకు అండగా ఉండాలి అని గోరంట్ల అన్నారు. చెల్లుబోయిన శ్రీనివాస్, గుత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో... చదవటం మాకు ఇష్టం

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవటం మాకు ఇష్టం-సండే స్టోరీ టైం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు గ్రంథాలయంలో గల బాలల సాహిత్యం పుస్తకములను అక్బర్ బీర్బల్ కథలు, జాతక కథలు, పంచతంత్రం కథలు తదితర కథల పుస్తకములను విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మౌనిక-అక్బర్ బీర్బల్ కథలు, గాయత్రి-జాతక కథలు, అనిమేష్, వీరేష్ కథలను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 47 వారాలుగా చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్యార్థులలో పుస్తక పఠనం పెంపొందించేందుకు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరి రావు పంతులు ప్రభుత్వోన్నత పాఠశాలలో 1983-84లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం ఆనందంగా గడిపారు. ప్రతి ఒక్కరూ ఒకరి ఒకరికి పరిచయం చేసికొని ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా ఉండాలని తెలియపరచారు. గురువులు మాట్లాడుతూ, నాటి విద్యార్థులు ఈనాడు ఉన్నత స్థితిలో ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ ,కొల్లా సూరిబాబు, జోకా శ్రీను, గౌతు జగన్నాధరావు, కొత్త వీరబాబు, నీలగిరి వీరకుమార్, ఉండ్రు గంగాధర్, ఆడారి శ్రీను, సేనాపతి సన్యాసిరావు, చదరం శ్రీను, షేక్ అలీషా, కరణం దుర్గాప్రసాద్, నాగబట్ల సీతారామమూర్తి, రాపేటి కాశియమ్మ, సేనాపతి పావని, పిరాట్ల పద్మావతి, దాడి పద్మావతి, నీలగిరి వీరకుమార్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

లంపకలోవలో...

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసితిరిగిన ఆ స్నేహితులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 26 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పాఠశాల ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బందారు సత్యనారాయణ, బోడపాటి వసంతరావులను ఘనంగా సన్మానించారు. ప్రగడ రామకృష్ణ, గొంప రామకృష్ణ, సూర్నిడి సురేష్, బర్ల సూరిబాబు, కందా రాజా, తూట్ట జమిందార్, తదితరులు పాల్గొన్నారు.

'మండలి' రేసులో మునికుమారి

విశాలాంధ్ర - అమలాపురం : శాసన మండలి పదవుల పందేరానికి రంగం సిద్ధం అవుతోంది. శాసనసభలో సంపూర్ణమైన బలమున్న వైఎస్ఆర్‌సిపి సునాయాసంగా మొత్తం స్థానాలు గెలవగలిగే బలముండటంతో దాదాపు పదవులన్నీ వైసీపీ వశం కావటం లాంఛనమే. ఈ ఏడాది మార్చి 29 నుండి మూడు దఫాలుగా 23 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 29న 14 స్థానాలు మే 1న ఏడు, జులై 20న రెండు ఎమ్మెల్సీ స్థానాలకి ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ఎమ్మెల్సీగా ఉన్న చిక్కాల రామచంద్రరావు పదవి కాలం ముగుస్తోంది.

శాసనమండలి ఏర్పడ్డాక ఉమ్మడి తూర్పుగోదావరి నుండి ఎస్సీలకు, ఎస్సీ మహిళకు మండలిలో ఏ రాజకీయ పార్టీ అవకాశం ఇవ్వలేదని ఈ సారి ఎస్సీ మహిళకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకోవటంతో ఈ స్థానం కోసం జగన్‌కి అత్యంత నమ్మకస్తురాలు రాజమహేంద్రవరం కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారిణీ సమాజ చైర్మన్ కాశి బాలమునికుమారి పేరు బలంగా వినిపిస్తోంది. దీనిపై ఆమెను పలుకరించగా అంతా జగన్ దయ అని నేను పార్టీ కోసం క్రమశిక్షణగా పని చేయటం తప్ప మరేమీ కాదన్నారు. జగనన్న ఏబాధ్యత అప్పగించిన క్రమశిక్షణగా పనిచేస్తానని మునికుమారి చెప్పారు.

ఆంధ్ర పితామహుడు మాడపాటి జయంతి

విశాలాంధ్ర - చాగల్లు : దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు సమాంతరంగా ఆంధ్ర ప్రాంతంలో కూడా పలు ఉద్యమాలు జరిగాయి.ఇందులో ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం కూడా ఉంది. ఎందరో నాయకులు వివిధ దశలలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. అటువంటి వారిలో ఆంధ్ర పితామహుడిగా పేరు పొందిన మాడపాటి హనుమంతరావు ఒకరు.ఆయన కృష్ణాజిల్లా నొక్కనూరు గ్రామంలో 1885 జనవరి 22న జన్మించారు. తెలంగాణాలో ఆంధ్రోద్యమానికి ఈయన మూల పురుషుడిగా ప్రసిద్ధి పొందారు. హనుమకొండలోని రాజరాజనరేంద్ర ఆంధ్ర గ్రంథాలయం, హైదరాబాద్ లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం అభివృద్ధికై ఆయన విశేష కృషి చేశారు. ఆంధ్రజన సంఘము, ఆంధ్రమహాసభ, నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘం మొదలైన సంస్థలను స్థాపించి వార్షిక మహాసభలను, మహిళా సభలను నిర్వహించి తెలంగాణ ఆంధ్రులలో జాగృతిని, రాజకీయ చైతన్యాన్ని కలిగించారు. స్త్రీవిద్యని ప్రోత్సహించారు.నిమ్న వర్గాల అభ్యుదయానికై కృషిచేసారు. తెలంగాణా, ముషీర్ దక్కన్ పత్రికలకు సంపాదకీయాలు వ్రాశారు.బంకించంద్ర ఛటర్జీ వ్రాసిన ఆనంద్ మఠ్ అను ప్రసిద్ధ నవలను తెలుగులోనికి అనువదించారు. ఆయన బహుభాషా కోవిదుడు.హైదరాబాద్ నగర పురపాలక సంఘపు తొలి మేయర్ గా ఎన్నుకోబడ్డారు. ఆంధ్రప్రదేశ్ విధానమండలికి కూడా తొలి అధ్యక్షుడిగా పని చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 'డాక్టరేట్' మరియు భారతప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదులను ఇచ్చి సత్కరించాయి.1970 నవంబర్ 11న ఆయన తుదిశ్వాస విడిచారు. మాడపాటి హనుమంతరావు దూరదృష్టి, స్వార్థరాహిత్యం, క్రమశిక్షణ, నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి. అందరినీ కలుపుకుపోయే లక్షణం, ఉద్వేగం లేని స్వభావం వల్ల ఆయన అజాతశత్రువుగా నిలిచారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - తాళ్లపూడి : స్థానిక శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లైన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం ద్వారా 15 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకై తీసుకు వెళుతున్నట్లు నిర్వాహకులు కొత్తపల్లి రవికుమార్ తెలిపారు. తాళ్లపూడి కేంద్రంగా ఉచితంగా నిత్యం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం 15 మందిని ఉచిత వైద్య శిబిరం కేంద్రం నుండి నిడదవోలు పంపినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి మరొక రోజు కేటాయించి తీసుకెళ్తామన్నారు. తాళ్లపూడి లోనిత్యం నిర్వహించే విజన్ సెంటర్ నుండి ఉచితంగా పరీక్షలు పొందవచ్చని తెలిపారు.

బల్లల పండుగ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : రాజమండ్రి నగరంలోని శేషయ్య మెట్ట రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బల్లల పండుగ వేడుకకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి రజకుల ఆరాధ్యదైవం రాతిబల్లకు పూజలు నిర్వహించి, కొబ్బరి కాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - కరప : పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కరపలో ఘనంగా జరిగింది. 1994-95 బ్యాచ్కు చెందిన కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై ఈ వేడుకను అట్టహాసంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కుటుంబ సభ్యులతో సహా పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా పరస్పరం సహకరించుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు తుమ్మలపల్లి మహేశ్వరరావు, కశిలింక రాజా, వాసంసెట్టి రాము, పేర్నీడి మూర్తి, అనిశెట్టి శ్రీను, సమనాసి గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా ఆవాల

విశాలాంధ్ర - సామర్లకోట : రెండోదప రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందని ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆవాల రాజేశ్వరి భర్త ఆవాల లక్ష్మీనారాయణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ విధేయుడుగా సామర్లకోట మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉంటూ ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తూ అనేక ప్రజా సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ ఉంటూ పార్టీ కోసం అహర్నిశాల కష్టపడి పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు సంపాదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీలోని రాష్ట్ర పార్టీలోనూ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నారు. దీనిలో భాగంగా పార్టీ ఇతను సేవలు గుర్తించి రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షులుగా నియమించింది కూడా అదేవిధంగా గతంలో బీసీ చైర్మన్ ఏర్పాటు చేసిన సమయంలో ఆవాలు లక్ష్మీనారాయణ భార్య అయిన ఆవాల రాజేశ్వరికి రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించింది. మళ్లీ రెండోసారి రాష్ట్ర అయ్యాక కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవకాశం కల్పించడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణను జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన నాయకులు పట్టణ ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

నేడు స్పందన

విశాలాంధ్ర - భీమవరం : పశ్చిమగోదావరి జిల్లాస్థాయి "స్పందన" కార్యక్రమము నరసాపురం మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం గం.10 నుంచి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని డివిజనల్ , మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు.జిల్లా అధికారులందరూ ఉదయం గం.10లకు నరసాపురం మున్సిపల్ కార్యాలయం లోవిధిగా హాజరుకావాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించి సామాజిక దూరం పాటించాలని పేర్కొన్నారు.

అనపర్తిలో రాజుకుంటున్న రాజకీయ వేడి!

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల సమాయత్తం



విశాలాంధ్ర - అనపర్తి : రాజకీయ సంచలనానికి మారుపేరైన అనపర్తి లో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వైసిపి,టిడిపి నేతలు ఇప్పటి నుండే సమాయత్తమవుతున్నారు. దాదాపుగా పాత ప్రత్యర్థుల మధ్యే పోటీ ఖాయమని తేలిపోవడంతో అనపర్తిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి పేరుతో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల్లోకి చొచ్చుకుపోతున్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అధికార పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఒకరిపై మరొక్కరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తాడో పేడో తేల్చుకోవడానికి సర్వం సిద్ధమవుతున్నారు. సుమారు రెండేళ్ళ క్రితం బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీ సమేతంగా సత్య ప్రమాణం చేయడంతో అది రాష్ట్రంలో ఒక సంచలనంగా మారింది.

అంతేకాక రాష్ట్రాన్ని రాజకీయపరంగా ఒక కుదుపు కుదిపింది. వందలాదిమంది పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తుతో సత్య ప్రమాణానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేని ఆలయం వద్దకు తీసుకుని వెళ్లడంతో అక్కడ ఏమవుతుందోనని అందరూ ఆత్రుతగా ఎదురు చూసిన సంఘటన నేటికీ నియోజకవర్గ ప్రజల గుండెల్లో గుర్తుండిపోవడం విశేషం. దీంతో ఎమ్మెల్యేకి మైలేజ్ పెరిగిందా? మాజీ ఎమ్మెల్యే కి మైలేజ్ పెరిగిందా అనేది నేటికీ క్వశ్చన్ మార్క్ ఐతే రామకృష్ణారెడ్డి కి మాత్రం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వద్ద మంచి పట్టు లభించిందని అందుకే రాష్ట్రస్థాయిలో పార్టీ ఉపాధ్యక్ష పదవి అప్ప చెప్పడం జరిగిందని టిడిపి నేతలు గర్వంగా చెబుతున్నారు. ఇదిలా ఉండగా నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎటువంటి తప్పు చేయలేదు కాబట్టే రామకృష్ణారెడ్డికి సత్య ప్రమాణానికి సవాల్ విసిరారని టిడిపి అధికారంలో ఉండగా ఆయన అవినీతికి అంతే లేదని వైసీపీ శ్రేణులు నేటికీ ఆరోపిస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం పదవి చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని దీంతో "అనపర్తి"లో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కే మళ్లీ వైసిపి సీటు రావడం, గెలవడం ఖాయం అంటూ వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా టిడిపి అధికారంలో ఉండగా రామకృష్ణారెడ్డి కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఎవరెన్ని కుట్రలు, పన్నాగాలు పన్నినా రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి మోగించడం రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టడం పక్కా అంటూ టిడిపి నేతలు ముందుకు దూసుకుపోతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపి రాజకీయ ప్రాబల్యం కోసం వైసిపి, టిడిపి నేతలు పోటాపోటీగా ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడంతో ఎన్నికలు ఇప్పుడే జరుగుతాయా అనే సందేహం కలుగుతుందని ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు.వైసిపి ఒకపక్క సంక్షేమ పథకాలు పేరుతో పథకాలు అమలు చేస్తున్న మరోపక్క ఏదో విధంగా ప్రజలపై పన్నుల భారం వేస్తూ ఇరకాటంలో పెడుతుందని కనీసం చెత్త, అక్రిడిటేషన్ ఉన్న విలేకరులను సైతం వదలకుండా టాక్స్ వసూలుకు పూనుకోవడం రాష్ట్రంలో సంచలనంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది వైసీపీకి తీవ్ర నష్టం కలిగించే అంశంగా జోరుగా ప్రచారం కొనసాగుతుంది. టిడిపికి కలిసివచ్చే అంశాల్లో ఇవి కూడా ఒకటిగా భావించవచ్చని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ ఎప్పుడో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుండే "అనపర్తి"లో రాజకీయ వేడి మొదలు కావడంతో ఎన్నికలు దగ్గర పడేటప్పటికీ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉందని ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతుంది. ఒకరిపై మరొకరు వ్యక్తిగతంగా, రాజకీయపరంగా ఎన్ని ఆరోపణలు చేసుకున్నా ప్రజా తీర్పే తుది నిర్ణయమని చెప్పక తప్పదు.

వృద్ధుడి తరలింపునకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం తహశీల్దార్ కే స్లీవ జోజి స్థానిక ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న అనాథ వృద్ధుడిని ఆదివారం ఉదయం పరామర్శించారు.పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య వాహనంలో అనాథ వృద్ధుడిని తరలించడంతో స్థానికులు అడ్డుకుని ఆయన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్థానిక తహసీల్దార్ ద్వారా వృద్ధాశ్రమంలో చేర్పించాలని ఆదేశించడంతో ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడిని పరామర్శించి ఆయనకు నూతన వస్త్రాలను అందించారు.ఆరోగ్యం కుదుట పడిన తర్వాత స్థానిక సీతామహాలక్ష్మి వృద్ధాశ్రమంకు ఆయనను తరలించెందుకు వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడారు.తహశీల్దార్ స్లీవ జోజీ తో పాటు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రమేష్ , సామాజిక కార్యకర్త ధనకుమార్,వృద్ధాశ్రమం ప్రతినిధి జయవరపు శేఖర్, తదితరులు ఉన్నారు.

మత గురువుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - లింగపాలెం : అయ్యపరాజుగూడెంలో ఆర్‌సిఎం సంస్థకు చెందిన మత గురువు చిట్టిబాబు బాధ్యతలు చేపట్టి పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయనను విశ్వాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆర్‌సిఎం చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఈయన మాట్లాడుతూ పదేళ్ళుగా తనను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మత గురువుగా తనకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ముళ్ళపూడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర- ముసునూరు: ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంక టేష్ ఆదేశాల ప్రకారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా,పథక ం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడివొ జ.రాణీ.ఆదివారం మండలకేంద్రమైన ముసునూరులో సచివాలయం సిబ్బంది తో పాటు వాలంటీర్లతో కలిసి ఉదయం 6గంటలకే గ్రామంలోని పలువురుని కలిసి వేలుముద్ర వేయించుకుంటూ,ఈ సర్వే పూర్తి స్థాయిలో త్వర త్వరగా పూర్తి చేయాలంటూ మన మండల ం జిల్లాలోనే ప్రథమ స్థానంలో వుండాలని తమ లక్ష్యమని ఆమె తెలిపారు. ఈఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ,ఏఒ కూచిపూడి సాయిరాము వున్నారు.

నేడు బలివే ఆలయం వద్ద కో ఆర్డినేషన్ సమావేశం

విశాలాంధ్ర -ముసునూరు: మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని సోమవారం మండలంలోని బలివే గ్రామంలో వేంచేసిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సాయంత్రం 4గంటలకు ఆలయ ఇఒ టి.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించనున్నారు. హాశివరాత్రి ఉత్సవాల నుద్దేశించి మండలంలోని పలు శాఖాధికారులతో పాటు డివిజన్‌పరిధిలో వున్న పలుశాఖాధికారులతో కలిసి నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పర్యవేక్షణలో సమావేశం కలదని,కావున పైన పేర్కొన్న అధికారులు సమావేశమునకు హాజరుకావాలని ఇఒ తెలిపారు.

'యువగళం' విజయవంతం కావాలని ...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ బయ్యనగూడెం గ్రామంలో తెలుగు యువత నాయకులు పారేపల్లి నరేష్ ఆదివారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేద ప్రజల అభివృద్ధి, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి ప్రజలతో పాటు ,ఆ ఏసుప్రభుని దీవెనలు కూడా ఉండాలని నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్ సి సెల్ నాయకుడు వరిగేటి చిన్న బి, మల్లిపూడి శంకర్ ,నారాయయుడు, వరప్రసాద్, శేషు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పాకలపాటికి పరామర్శ

విశాలాంధ్ర - కాట్రేనికోన : మాతృ వియోగంతో బాధపడుతున్న నడవపల్లి మాజీ ఎంపీటీసీ పాకలపాటి సత్య మాంబిక వర్మను నడవపల్లి స్వగృహంలో ఆదివారం ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకటసతీష్ కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాట్రేనికోన జడ్పిటిసి నేల కిషోర్, స్థానిక ఎంపీటీసీ అక్కల శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు నడింపల్లి సూరిబాబు, కాట్రేనికోన గ్రామ సర్పంచ్ గంటి వెంకటసుధాకర్, కుండలేశ్వరం సొసైటీ అధ్యక్షులు అక్కల శివరామకృష్ణ, స్థానిక సర్పంచ్ దోమ్మేటిపల్లవి వెంకటరావు, నడవపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు మోకా శ్రీనివాస్, వడ్డీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్ టీడీపీలోకి జంప్

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రముఖ న్యాయవాది 14వ వార్డు వైకాపా సీనియర్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి తెలుగుదేశం పార్టీలోనికి జంప్ అయ పట్టణంలో సంచలనం సృష్టించారు. ఈ సంఘటనతో మండలంలోని వైకాపాకు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లు రాజకీయ ప్రముఖులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా మండలంలో వైఎస్ఆర్ పార్టీకి నారాయణస్వామి నిర్ణయం గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది.

తెలుగుదేశం పార్టీ నాయకులు కే అచ్చం నాయుడు ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వరుపుల రాజా సమక్షంలో ఆదివారం మూదిని టిడిపి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ పత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర -ఉండి : నియోజకవర్గ శాసన సభ్యులు మంతెన రామరాజు ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ తిరిగి ప్రజల్లో, భగవంతుడు ఆశీస్సులతో మమేకమవ్వాలని కోరుకుంటూ ఆదివారం ఉండి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో,4 మండలాల్లో పార్టీ నాయకులు, అనుబంధ కమిటీ లతో కలిసి పలు ఆలయాల్లో ను చర్చిలు లోను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. టిడిపి నాయకులు, బురిడి రవిబాబు, దూసినపూడి రాంబాబు మాట్లాడుతూ అందరికీ ఆప్తులు శ్రేయోభిలాషులు ప్రజల కష్టాలను తన కష్టంగా భావించిన ఎమ్మెల్యే మంతెన రామరాజు త్వరగా కోలుకోవాలని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆయన సేవలు ప్రజలకు అందించాలని ఉండి నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఆలయాలు చర్చిలు లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నం శెట్టి హరి నాయుడు, మొగ్గల సత్యనారాయణ, పరిమి కాశి, కిన్నెర వెంకన్న, ఆరమిల్లి గంగాధర్ కుమార్, బడుగు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తిరిగి అధికారంలోకి రావడానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైయస్సార్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ తెలిపినట్లు అంగర పృథ్వీ గౌడ్ పేర్కొన్నారు. రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కు పి ఆర్వో గా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అంగర పృద్వి గౌడ్ ను నియమించినట్లు పృథ్వీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ, పీ ఏ కృష్ణమోహన్ అధికారికంగా ఆదివారం ప్రకటించారని , సంవత్సరం కాలం నుంచి రాజమండ్రిలో నివాసం ఉంటూ ఎంపీ భరత్ నిర్వహిస్తున్న గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పృద్వి రూట్ మ్యాప్ నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నందున, తన కృషిని గుర్తించి ఎంపీ భరత్ తనను పిఆర్ఓ గా నియమించుకున్నట్లు పృద్వి తెలిపారు.

ఇచ్చినమాట కోసం...

విశాలాంధ్ర -యలమంచిలి : మండలం ఏనుగువానిలంక గ్రామంలో చిన్నారులకు ఇంటిని నిర్మిస్తానంటూ ఇచ్చిన మాట కోసం స్వయంగా శ్రమిస్తున్నారు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు. ఆదివారం పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ సారధ్యంలో సంఘ కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా రంగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే కూడా బ్రష్ చేతపట్టి స్వయంగా ఇంటికి రంగులు వేశారు. భోజనాలు వడ్డించారు. దాదాపుగా ఇంటి నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు.

వెంకటాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...

విశాలాంధ్ర - పాలకొల్లు : వెంకటాపురం గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుని, నమోదు చేసుకున్నారు. పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఓటు బలమైన ఆయుధమని, రాబోయే ఎన్నికల్లో సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజల సూచించారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజని కుమార్, గ్రామ ఇంచార్జి నెక్కంటి ఆది నారాయణ, కలిదిండి రామచంద్ర రాజు, కట్టా నాగేశ్వరావు, దొడ్డి బుల్లి అప్పారావు, పోలిశెట్టి లక్ష్మీపతి, చింతపల్లి శ్రీనివాసరావు, పోతులవిజయ కుమార్, దమ్మా వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కలిదిండి రామకృష్ణ రాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కలకత్తా కూలీలకు గిరాకీ

విశాలాంధ్ర - లింగపాలెం : కలకత్తా కూలీలకు లింగపాలెం మండలంలో గిరాకీగా ఉంది. ఈ ప్రాంతంలో దాళ్వా నాట్లు వేసేందుకు కలకత్తా రాష్ట్రం నుంచి కూలీలను రప్పిస్తున్నారు. మందికిపైగా కూలీలు పనుల కోసం ఈ ప్రాంతానికి వచ్చారు. ప్రతీరోజూ పది మంది కూలీలు దాదాపు ఐదు ఎకరాలలో దాళ్వా నాట్లు వేస్తున్నారు. దీనికిగాను ఎకరాకి 4 వేల 200 చొప్పున కూలి తీసుకుంటున్నారు. వీరి పనితీరు బాగుండటంతో రైతులు వీరిని ఎక్కువగా ఆశ్రయించడం జరుగుతుంది. గత సార్వా సీజన్‌లో నాట్లు వేసేందుకు వీరు రావడం జరిగింది. ఇప్పుడు దాళ్వా సీజన్‌లో వీరితోనే నాట్లు వేయిస్తున్నారు. స్థానిక కూలీలకు వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో కలకత్తా రాష్ట్రానికి చెందిన కూలీలపైనే దాళ్వా వేసే రైతులు ఆధారపడుతున్నారు. కూలీలను కొలకత్త నుంచి రప్పించేందుకు కమీషన్‌దారులకు గిట్టుబాటుగా ఉంది. వీరిని రప్పించేందుకు ఒక్కొక్క కూలి దగ్గర నుంచి వారికి ఇచ్చే వేతనంలో కమీషన్ తీసుకుంటున్నారు. రోజుకి ఎనిమిది గంటలకుపైగా పొలాల్లోనే పనులు చేస్తుండటం గమనార్హం. వంటా వార్పు అంతా పొలాల్లోనే జరుగుతుంటుంది. పది మంది కూలీలు ప్రతీరోజూ ఐదు ఎకరాల్లో నాట్లు వేస్తున్నారు. నారు తీయడం, జారవేయడం, నాట్లు వేయడం అంతా కూలీల పనే. అదే ఈ ప్రాంతవాసులు చేసేందుకు విడివిడిగా కూలీలను పెట్టుకోవాల్సి వస్తుంది. వీరికి కాంట్రాక్టు విధానంలో పనులు అప్పచెప్పడం వలన వారే అన్ని పనులు చేస్తున్నారని రైతులు అంటున్నారు. మొత్తం మీద ఈ కూలీల వలన తమకు ఉపయోగంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. కలకత్తాలోని 24 పర్గుణ జిల్లాకు చెందిన బ్రింజివాడి గ్రామానికి చెందిన కూలీలు ఈ ప్రాంతంలో పనుల కోసం వచ్చినట్టు కూలీలకు నాయకత్వం వహిస్తున్న అరవింద్ బొప్ప తెలిపారు. తాము పనులు పూర్తయిన తరువాత ఇంటికి వెళ్తామని, అప్పటివరకు వెళ్ళమని అన్నారు. రెండు నెలలపాటు పనులు ఉంటాయని వీరు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పనిచేయడం వలన తమకు గిట్టుబాటు వేతనం వస్తుందని వీరు పేర్కొన్నారు.

కల్వర్టు పనుల పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం తొస్సిపూడి లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ కల్వర్టు పనులు ఎమ్మెల్యే సత్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (కెపిఆర్ సత్తిబాబు), బొడ్డు ముత్యాలరావు తదితరులు ఉన్నారు.